PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 01 సంచిక : 340 శుక్రవారం, జూలై 03 2026, పేజీలు - 5 వెల : 5 రూ/-

### పోలీస్ భద్రతపై

## సంచలన సమీక్ష




హైదరాబాద్, జులై 2: మాజీ డీజీపీలు, కీలక అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఎస్కార్ట్‌ల తొలగిస్తున్నట్లు తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పలువురు మాజీ డీజీపీలతో పాటు ప్రస్తుతం కీలక పోస్టుల్లో ఉన్న ఉన్నతాధికారులకు కేటాయించిన భద్రతను భారీగా కుదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా సుమారు 20 మంది మాజీ పోలీస్ ఉన్నతాధికారులతో పాటు ప్రస్తుతం విధుల్లో ఉన్న కొందరు అధికారుల బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను పోలీస్ శాఖ పూర్తిగా తొలగించింది. భద్రతా సమీక్ష అనంతరం తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిందిబుల్లెట్ ప్రూఫ్ వాహనాలను కోల్పోయిన వారిలో ప్రముఖ మాజీ డీజీపీలు స్వరజిత్ సేన్, ఏకే ఖాన్, ఏకే మహంతి, దినేష్ రెడ్డి, జితేందర్, మహేందర్ రెడ్డి, అనురాగ్ శర్మలతో పాటు పూర్ణచందర్రావు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ ఛంద్, డానియల్, వెంకట్రామిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, డీటీ నాయక్, ఉమేష్ షరీఫ్, రవి గుప్తా వంటి పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు ఉన్నారు. వీరితో పాటు ప్రస్తుత ఇంటెలిజెన్స్ చీఫ్ విజయకుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను సైతం పోలీస్ శాఖ ఉపసంహరించుకుంది.

### విద్యార్థులతో పాటు టీచర్లకూ

# బ్రేక్‌ఫాస్ట్, లంచ్

■ కేబినెట్ కీలక నిర్ణయం
■ సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ భేటీ
■ పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులతో పాటు టీచర్లకూ అల్పాహారం,మధ్యాహ్న భోజనం అందించాలని కేబినెట్ నిర్ణయం



హైదరాబాద్, జులై 2: తెలం గాణ ప్రభుత్వం విద్యా రంగంలో మరో వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే అందుతు న్న ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయాన్ని ఇకపై ఉపాధ్యాయులు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బందికీ విస్తరించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన తొలి ఈ-కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు పోషకాహార లోపానికి గురికాకుండా ఉండేందుకు చాలా కాలంగా మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉంది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అల్పాహార పథకాన్ని కూడా ప్రవేశపెట్టగా, ఈ విద్యా సంవత్సరం నుంచి జూనియర్ కళాశాలల విద్యార్థులకూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే ఏర్పాట్లు చేసింది. నిర్ణయం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు, ఇప్పుడు అదే సదుపాయాన్ని విద్యార్థులకు బోధించే సిబ్బందికీ వర్తింపజేయాలని నిర్ణయించడం విశేషంగా మారింది. ఈ నిర్ణయం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి ప్రతిరోజూ ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించనున్నారు. దీంతో విద్యాసంస్థల్లో సిబ్బంది ఎక్కువ సమయం అందుబాటులో ఉండటంతో పాటు విద్యార్థులపై మరింత శ్రద్ధ పెట్టేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు స్వాగతిస్తున్నాయి. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఇది దోహదపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

### వీబీ -జీ రామ్ జీ పథకంతో పేదల జీవన

## ప్రమాణాలు పెరుగుతాయి



తిరుపతి జిల్లా, జులై 2 : వికసిత్ భారత్ రోజ్ గార్ పథకంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ) వ్యాఖ్యానించారు. ఈ పథకం ఆయా గ్రామాల ముఖచిత్రం మారు స్తుందని పేర్కొన్నారు. ఈ పథకంతో పేదల జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. (గురువారం) తిరుపతి జిల్లాలో సీఎం చంద్ర బాబు పర్యటించారు. ముక్కువారిపల్లిలో వీబీ -జీ రామ్ జీ పథకానికి శ్రీకారం చుట్టారు. సీఎం చంద్రబాబుతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగిం చారు. కూటమి హయాం లో ఏపీ అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రకు గూగుల్ డేటా సెంటర్.. ఉత్తరాంధ్రకు గూగుల్ డేటా సెంటర్ వస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. పుట్టపర్తికి ఫైటర్ జెట్ పరిశ్రమ రాబోతోందని చెప్పుకొచ్చారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని పునరుద్ఘాటించారు. జమ్మలమడుగులో స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. ఏడాదికి 185 రోజులు పేదవాళ్లకు ఈ పథకం పని కల్పిస్తుందని వివరించారు. దొంగ లెక్కలు రాసుకోలేని విధంగా డిజిటల్ విధానాన్ని ఈ పథకంలో అమల్లోకి తీసుకువచ్చారని అన్నారు. వీబీ -జీ రామ్ జీ పథకంలో రాష్ట్రాల వాటా 10శాతం నుంచి 40శాతం పెరిగిందని చెప్పుకొచ్చారు. కేంద్రప్రభుత్వం కొత్త ఆలోచనలు, విధానాలతో ముందుకెళ్తుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ అగ్రదేశంగా మారుతుందని వివరించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### చేతకాని వాళ్లు ఎందుకు

## సవాల్ విసరాలి



హైదరాబాద్, జులై 2 : కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసత్యాలతో ప్రజలను మబ్బే పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోం దని విమర్శించారు. ఈరోజు (గురువారం) తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చే తెగువ కాంగ్రెస్ సర్కార్‌కి లేదని ఎద్దేవా చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సవాల్ చేశారని.. ప్రెస్‌క్లబ్‌కి వెళ్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుల విషయంలో దమ్ముంటే రావాలని సీఎం సవాల్ చేశారని తెలిపారు.హరీశ్‌రావును ఎందుకు అరెస్ట్ చేశారు..పలు విషయాలపై చర్చించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డికి చెప్పామని.. ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. సవాల్ విరిసిన ముఖ్యమంత్రి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్యలో సవాల్ విసిరారని.. సీఎం పంపితే జూపల్లి వస్తున్నారని తాము అనుకున్నామని.. కానీ పనికి మాలిన డైలాగ్‌లను జూపల్లి కొడుతున్నారని వ్యగ్యంగా అన్నారు. సవాల్ విసిరి మంత్రులు పారిపోతున్నారంటేనే.. ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చర్చకు బయల్దేరగానే ఈ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయించిందని ప్రశ్నించారు. గన్‌పార్కు రమ్మన్నారని.. వెళ్తుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలి..? అని నిలదీశారు. అసెంబ్లీలో తనకు గంట సమయం ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

### మీ అవినీతిని మాకు అంటించాలని

## చూస్తున్నారా’



హైదరాబాద్, జులై 2: మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. (గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. టెండర్ల విలువకంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపిస్తు న్నారని.. బీఆర్ఎస్ చేసిన అవినీతి బురదను కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నా రా అంటూ మండిపడ్డారు. చర్చకు వెనకడుగు వేసే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ‘గన్‌పార్క్ దగ్గర మా మంత్రులు గంట సేపు వేచి చూశారు. మీరు తెలంగాణ భవన్‌లో చిట్‌చాట్ పేర్లతో టైమ్ పాస్ చేశారు. మీ గూండాగిరికి భయపడే వాళ్లం కాదు. మీరు ఇలాగే వ్యవహరిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు’ అంటూ వ్యాఖ్యానించారు అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ అహంకారం, దొరల పోకడతో ప్రజలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. బీఆర్ఎస్ నేతల తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తెలంగాణను ఎలా కొల్లగొట్టారో అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి వివరించారని తెలిపారు. ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎన్నికలకు రావాలని మతిభ్రమించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఐదేళ్లకు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

### బిఆర్ఎస్ నేతలు ఒం మినిస్టర్స్ సవాళ్లు, ప్రతి సవాళ్లతో

## వేడెక్కిన రాజకీయం

హైదరాబాద్:సవాళ్లు, ప్రతి సవాళ్లతో తెలంగాణలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గురుకులాల్లో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ ఆరోపణలపై చర్చించేందుకు మంత్రులు అమరవీరుల స్తూపం వద్దకు వచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ తదితరులు గన్‌పార్క్ వద్ద వేచి చూశారు. బీఆర్ఎస్‌కు చెందిన మాజీ మంత్రులు ఎవరు వచ్చినా చర్చకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.బీర్ఎస్ నేతలవి పచ్చి అబద్ధాలు : బీఆర్?ఎస్? నేతలు చేసిన వ్యాఖ్యలు నిజమైతే చర్చకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్? డిమాండ్ చేశారు. హాస్టళ్లలో అవినీతి జరిగిందని కేటీఆర్, హరీశ్‌రావు, ప్రవీణ్‌కుమార్ ఆరోపణలు చేశారన్న ఆయన బీఆర్ఎస్ నేతలవి పచ్చి అబద్ధాలని మండి పడ్డారు. తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ప్రజలందరికీ నిజం తెలియాలన్నారు. మొత్తం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరిపామని, నాలుగు శాఖల ఆధ్వర్యంలో పారదర్శకంగా టెండర్లు పిలిచినట్లు పేర్కొన్నారు.టెండర్లలో ఎవరైనా పాల్గొనవచ్చునే విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు బాగుపడుతుంటే తట్టుకోలేకపోతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఎన్నుకున్న నాయకులే చర్చకు రావాలని కోరుతున్నట్లు చెప్పారు. పదేళ్లుగా మీరు చేసిన ప్రొక్యూర్‌మెంట్‌పై కూడా చర్చకు సిద్ధంగా ఉన్నామన్న



పొన్నం ఐపీఎస్? అధికారిగా చేసిన ప్రవీణ్‌కుమార్ కూడా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎవరో, ఏదో తప్పుడు సమాచారం ఇస్తే దానిపై మాట్లాడొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.మీరు చేసిన వ్యాఖ్యలు నిజమైతే చర్చకు రావాలి. హాస్టళ్లలో అవినీతి జరిగిందని కేటీఆర్, హరీశ్‌రావు, ప్రవీణ్ కుమార్ ఆరోపణలు చేశారు. తెలియదా. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు బాగుపడుతుంటే తట్టుకోలేకపోతున్నారు.

### మెడిసిన్ పేరుతో స్పీడ్‌పోస్ట్‌లో గంజాయి

## డోర్ డెలివరీ

హైదరాబాద్:దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్, ప్రైవేట్ కొరి యర్‌ల ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టు రట్టయింది. హైదరాబాద్‌తో పాటు 21 రాష్ట్రాలకు గంజాయిని సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఝార్ఖండ్‌కు చెందిన కీలక నిందితుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేయగా, పరారీలో ఉన్న మరో నలుగురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. గంజాయి నెట్‌వర్క్‌ను ఛేదించిన పోలీసులు : దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న సిండికెట్ నెట్‌వర్క్‌ను హైదరాబాద్ పోలీసులు ఛేదించారు. ఔషధాల పేరుతో జార్ఖండ్ నుంచి స్పీడ్ పోస్ట్‌లో దేశంలోని 21 రాష్ట్రాలకు నిందితుడు గంజాయి పంపిణీ చేస్తున్నట్లు గుర్తించారు. గుడి మల్కాపూర్ పోలీసుల సహాయంతో జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రా, రాహుల్‌ను అరెస్ట్ చేశారు. పరారీలో మరో నలుగురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు.

### చర్చలకు పిలిచి తోక ముడిచిన

## కాంగ్రెస్ ప్రభుత్వం



హైదరాబాద్ : ఇటీవల కర్ణాటకలోని హోస్పేటలో జరిగిన తుంగభద్ర డ్యామ్ గేట్ల ప్రారంభోత్సవం సందర్భంగా కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి ఒకే వేదికను పంచుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు భేటీ అయి చర్చించారు. అయితే దీనిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముగ్గురు ముఖ్యమంత్రుల రహస్య భేటీ వివరాలను బయటపెట్టాలని రేవంత్ రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేశారు.ముగ్గురు సీఎంల భేటీ చారిత్రకం అని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఆ వివరాలు తెలంగాణ ప్రజలకు చెప్పాలని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన హరీష్ రావు కర్ణాటక ప్రభుత్వంతో రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యారనే అనుమానం కలుగుతోందని తేల్చి చెప్పారు. అయితే ముగ్గురు సీఎంల సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని బయట కూర్చొబెట్టారని.. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రిని కూడా బయట ఉంచేంత రహస్యం అందులో ఏముందని ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన ఇంజనీర్లు, ఈఎన్సీని కూడా లోపలికి ఎందుకు రానివ్వలేదని నిలదీశారు. ఇంజనీర్లను, నీళ్ల మంత్రిని బతెలంగాణకు చెందిన ఇంజనీర్లు, యట ఉంచి ఆ ముగ్గురు గంటసేపు ఏం మాట్లాడుకున్నారు.. దాని వల్ల తెలం గాణకు ఏం ప్రయోజనం జరిగిందో అసెంబ్లీ వేదికగా బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# సంఘటిత పోరాటంతోనే సమస్యల పరిష్కారం

● సిపిఐ పార్టీ కార్యదర్శి కంచర్ల జమలయ్య




**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సంఘటిత పోరాటంతోనే ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, కొత్తగూడెం పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. శేషగిరి భవన్ లో గురువారం ఏఐటియూసి అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ 15వ పట్టణ మహాసభ యూనియన్ అధ్యక్షులు అబ్బులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణ సంక్షేమం ఉపాధి భద్రత కోసం ఏఐటియూసి నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం ఉద్యమిస్తామని హామీ ఇచ్చారు. పెరుగుతున్న ఇంధన ధరలు, జీవన వ్యయానికి అనుగుణంగా ఆటో కార్మికుల సంక్షేమ పథకాల అమలు సామాజిక భద్రత ప్రమాద బీమా పెన్షన్ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. మహాసభలో యూనియన్ బలోపేతం సభ్యత్వ నమోదు విస్తరణ కార్మికుల హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యాచరణపై పలు తీర్మానాలను ఆమోదించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫయామ్, మర్రి కృష్ణ, ఆరెల్లి కృష్ణ, అబ్బులు, విజ్జి, బాబు జానీ దేశి, బోట్టు శ్రీను, మంద శ్రీను, జలీల్, గౌస్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలి



● విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
● జిల్లా కలెక్టర్ అంకిత్


**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడంతోపాటుగా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వారి హాజరు విధుల నిర్వహణపై ఆరా తీశారు. ఆసుపత్రి సిబ్బంది ఎన్ని షిఫ్ట్ల్లో విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్ ప్రసూతి వార్డులో చికిత్స పొందుతున్న మహిళల సంఖ్య వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. మూడు షిఫ్టుల్లో రోగులకు సేవలు అందిస్తున్నట్లు వైద్యులు వివరించారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవల నాణ్యత మందుల లభ్యత వైద్యులు సిబ్బంది స్పందనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యులు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట హాస్పటల్ సూపరింటెంట్ ఎం.రాధా మోహన్, డివైసిఎస్ ఆర్ఎంఓ సీతారాం, ఆర్ ఎం ఓ చైతన్య, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డుల వేతనాలు పెంచాలని వినతి



**కేయూ క్యాంపస్, విశాలజ్యోతి:** కాకతీయ యూనివర్సిటీ పరిధిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డుల వేతనాలు పెంచాలని కేయూ విద్యార్థి జేఏసీ నేతలు డి. తిరుపతి, మహబూబ్ పాషా, బోస్క నాగరాజ్, జనగాం రాజారాం, లు పరిపాలన భవనంలోని రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రంకు వినతి పత్రం అందజేశారు. కార్మిక చట్టం ప్రకారం సెక్యూరిటీ గార్డులకు కనీసం వేతనాలు ఇవ్వడం లేదని, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతున్న, కార్మికుల వేతనాలు పెంచకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, చాలీచాలని వేతనలతో సెక్యూరిటీ గార్డులకు సరిపోక, కుటుంబం గడవక ఇబ్బందులు పడుతున్నారని, యూనివర్సిటీ అధికారులు స్పందించి సెక్యూరిటీ గార్డుల వేతనాలు పెంచాలని వినతి పత్రంలో కోరారు.

## ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన డిఎంహెచ్ వో




**తొర్రూరు, విశాలజ్యోతి:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ వైద్య బృందంతో జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీలలో భాగంగా తొర్రూరు పట్టణంలో గల పలు ప్రైవేట్ ఆసుపత్రిలలో తనిఖీ నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాహకులకు మరియు డాక్టర్లకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం నియమ నిబంధనలను అనుసరించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా, సర్టిఫికెట్లను, ధంల పట్టికను, డాక్టర్ల వివరాలు అందరికీ కన పడేటట్లు ప్రదర్శించాలని సూచిస్తూ, స్కానింగ్ నిర్వాహకులకు లింగ నిర్ధారణ చట్ట విరుద్ధమని, నిబంధనలు అతిక్రమించిన పి సి పి ఎన్ డి టి ఆక్ట్ ప్రకారము మూడు సంవత్సరాల జైలు శిక్ష, 50 వేల జరిమానా విధిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులపై సవతి తల్లి ప్రేమ తగదు



**తొర్రూరు విశాలజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి నేరుగా వేతనాలు అందిస్తామని ఇచ్చిన మాటను రాష్ట్ర ప్రభుత్వం తప్పిందని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( టియుసిఐ అనుబంధం హెచ్ -106 ) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికుల వేతనాలు అందిస్తామని చెప్పిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్,ఇతర అధికారులు ఇచ్చిన హామీలు నీటి మీద రాతల్లా మారాయని రవి ఆరోపించారు. టీఎస్ బి పాస్ లో వేయటం వల్ల కార్మికుడి వేతనంపై సర్పంచ్, ఉప సర్పంచ్ సెక్రటరీలు రాజకీయ కారణాలు, వ్యక్తిగత సమస్యలను జోడించే ప్రమాదం ఉందని అన్నారు. కాబట్టి నేరుగా కార్మికుల అకౌంట్ లోనే వేతనాలు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత కార్మికుల కోసం జీవో నెంబర్ 6 ను మూడు కేటగిరీలుగా విభజించిన రాష్ట్ర ప్రభుత్వం ఏ కేటగిరి లోను గ్రామపంచాయతీ కార్మికులను చేర్చకపోవడం పల్లెలను శుభ్రంగా ఉంచుతున్న వారి కష్టాన్ని నిర్లక్ష్యం చేయటమేనని అన్నారు. పెరిగిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు, ఇతర వినియోగ వస్తువుల ధరల వల్ల గ్రామపంచాయతీ కార్మికుని బ్రతుకు మరింత భారం చేస్తుందని అన్నారు. వెంటనే కార్మికుల వేతనాలు పెంచాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజులలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్యంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడ్యా బీకు,రాష్ట్ర నాయకులు గాదరబోయిన సంతోష్,మండల అధ్యక్షుడు గుండాల సోమనరసయ్య, పెద్దవంగర మండల నాయకులు కుమార్ తో పాటు శ్రీకాంత్, వేణు,ప్రమోద్ యాకయ్య,రాము, వెంకన్న, యాకయ్య దశ్రు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించిన సర్పంచ్




**తొర్రూరు, విశాలజ్యోతి:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య సాధ్యమని భోజ్య తండా సర్పంచ్ మాలోత్ మౌనిక సంతోష్ కుమార్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం భోజ్య తండా గ్రామ ప్రథమ పౌరుడు, సర్పంచ్ మౌనిక సంతోష్ ల ఇద్దరు కుమారులు మాలోత్ గౌతమ్ నాయక్, మాలోత్ సుశాంత్ లను గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం చేర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార సాధనే అభివృద్ధికి మార్గం



● మాధం రజిని కుమార్ యాదవ్

**యాదాద్రి భువనగిరి జిల్లా, విశాలజ్యోతి** జులై 05న భువనగిరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి బహిరంగ సభకు సంబంధించి తెలంగాణ రాజ్యాధికార పార్టీ బొమ్మలరామారం మండల అధ్యక్షుడు శ్రీనాథ్ గౌడ్ అధ్యక్షతన, పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొమ్మలరామారం మండల ఇంచార్జి మాధం రజిని కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండలంలోని పలువురు రాజకీయ నాయకులు, బీసీ సంఘాల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు రాజకీయ అధికారం దక్కాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. బహుజన వర్గాలు రాజకీయంగా ఐక్యమైతేనే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

జులై 05న భువన గిరిలో నిర్వహించనున్న రాజ్యాధికార సమర భేరి సభ బహుజన రాజ్యాధికార సాధనకు చారిత్రాత్మక వేదికగా నిలుస్తుందని తెలిపారు. బీసీ సంఘాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, యువత, మహిళలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లోజన్ నాయక్, రాములు గౌడ్, బాలు, నరేష్, మాధం నరేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉపాల్వాయి గ్రామ సర్పంచ్




**ఎల్లారెడ్డి, విశాలజ్యోతి:** ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండలం ఉపాల్వాయి గ్రామ సర్పంచ్ శివాని రాజేందర్ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుండగా, ఉపాల్వాయి గ్రామం కూడా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, గృహ జ్యోతి పథకం వంటి అనేక ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందాయని తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే సంకల్పంతో తాము సమిష్టిగాకాంగ్రెస్పార్టీలో చేరినట్లు వెల్లడించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కీర్తి రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి, విశాలజ్యోతి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ఒడిదల గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉడుత వనక్క--చంద్రమౌళి దంపతుల కుమారుడు శివకుమార్, శ్రీమతి జ్యోతి వివాహ రిసెప్షన్‌కు హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి చందుపట్ల కీర్తి రెడ్డి గారు, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిదర్ రెడ్డి గారు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ గారు, మండల ప్రధాన కార్యదర్శి రావుల రాకేష్ గారు, బూత్ అధ్యక్షులు ముఖ్యర మహేందర్ గారు, పరకాల రఘు గారు, చేరాల గుండ కుమార్ గారు, రాకం శ్రావణ్ గారు, సుధాకర్ గారు తదితరులు పాల్గొన్నారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం, జూలై 03 2026



# వరంగల్ పోలీస్ కమిషనరేట్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడింది



● పూర్వ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్, విశాలజ్యోతి:** వరంగల్ పోలీసులు తమతో కలిసి పనిచేసిన అధికారులను ఎప్పటికీ గుండెల్లో నిలుపుకుంటారని పూర్వ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వహించి, ఇటీవల సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ అయిన సన్ ప్రీత్ సింగ్‌కు గురువారం ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పోలీస్ అధికారులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై సన్ ప్రీత్ సింగ్‌ను నిలబెట్టి, పోలీస్ అధికారులు తాళ్లతో ఆ వాహనాన్ని లాగుతూ తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుతూ భావోద్వేగపూరితంగా వీడ్కోలు పలికారు. అనంతరం సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో 15 నెలలపాటు విధులు నిర్వహించిన కాలంలో ప్రతి అధికారి, ప్రతి పోలీస్ సిబ్బంది అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. కమిషనరేట్‌లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించడంలో విశేష ఫలితాలు సాధించగలిగామని పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని, ఇక్కడి అధికారులు, సిబ్బంది, ప్రజలు చూపిన ప్రేమ, ఆదరణ జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు ధార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాలస్వామి, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు (ఆర్.ఐలు), పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టుకు నిరసనగా మంత్రుల దిష్టిబొమ్మ దహనానికి యత్నం

**నాగర్ కర్నూల్ :** బీఆర్ఎస్ నాయకులకు సవాలు విసిరిన కాంగ్రెస్ మంత్రులు తోక ముడిచి పారిపోయారని నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ( ఆరోపించారు. చర్చలకు వెళుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు , మర్రి జనార్దన్‌రెడ్డి ని అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మంత్రుల దిష్టిబొమ్మ దహనానికి యత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ దెబ్బకు పారిపోయిన జూపల్లి... జూ లో పిల్లి లాగ మారాడని విమర్శించారు. చర్చలకు రాకుండా పారిపోయిన జూపల్లి పిరికితనం బయటపడిందని విమర్శించారు. హరీష రావును గాని పార్టీ నాయకత్వానికి గాని



సవాల్ విసిరేంత స్థాయి లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పే ధైర్యం లేదని అన్నారు. చేతకాని మంత్రులు సవాల్ ఎందుకు చేయాలి ఎందుకు తోక ముడవాలని ప్రశ్నించారు. చేతగాని మాటలు మాట్లాడి నాగర్ కర్నూల్ జిల్లా ప్రజల ఇజ్జత్ తీయొద్దని హితవు పలికారు .

# వరద కాల్వ ద్వారా ఆయకట్టు గ్రామాల చెరువులు నింపాలిజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**వేల్పూర్ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని వరద కాల్వ మంమ్మతు పనులు పూర్తి అయినందున వరద కాలువను రివర్స్ పంపింగ్ ద్వారా నింపి ఆయకట్టు రైతాంగానికి సాగునీరు అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ ఈఈ లాల్ సింగ్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఇటీవల దెబ్బతిన్న వరద కాల్వ మరమ్మతు పనులు పూర్తి అయినందున సబ్ కాంట్రాక్టర్ల మధ్య నెలకొన్న చిన్నపాటి వివాదం వల్ల పనులు నెమ్మదించినట్లు ఇరిగేషన్ ఈఈ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై స్పందించిన మాజీ మంత్రి తక్షణమే ఇరు వర్గాల కాంట్రా క్టర్లతో మాట్లాడి, ఒకట్రెండు రోజుల్లో వివాదాన్ని పూర్తిగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా పనులకు ఎలాంటి



ఆటంకం కలగకూడదని, అవసరమైతే తాను కూడా స్వయంగా ప్రధాన కాంట్రాక్టర్లతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. వరద కాల్వపై ఏర్పాటు చేసిన తూముల ద్వారా నియోజకవర్గంలోని కాలువ పరిధి గ్రామాల చెరువులు నింప డానికి, ఆయా గ్రామాల రైతాంగానికి సాగు నీరు అందించడానికి ఈ వరద కాల్వే ఏకైక ఆధారమని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎస్సారెస్పీలో 15.2 టీఎంసీల నీటి నిల్వ ఉందని, ఎగువన ఉన్న బాబ్లీ ప్రాజెక్ట్ నుంచి 14 గేట్లు ఎత్తి 5.2 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఈఈ లాల్ సింగ్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి వివరించారు. దీనిపై స్పందిం చిన ఎమ్మెల్యే ఎస్సారెస్పీ నుంచి గానీ లేదా కింది నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా గానీ వరద కాల్వను పూర్తిగా నింపి, ఈ సీజన్‌లో రైతులకు ఎలాంటి సాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల :** మెట్‌పల్లి అర్బన్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సెంటర్ తో పాటు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట వద్ద నిర్మిస్తున్న హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణంతో పాటు తాగు నీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ప్రహరీ, రహదారి వంటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచి ంచారు. అనంతరం మెట్‌పల్లి పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెట్‌పల్లి , కోరుట్ల ఆర్డీవోలు



నరసింహారావు, జీవాకర్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) సుజాత, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వైద్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# వాల్గొండ త్రికుటాలయం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రాష్ట్ర పురవాస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు

**మల్లాపూర్, జూలై 2 :** గోదావరి నది తీరాన గల ప్రసిద్ధి గాంచిన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వాల్గొండలోని శ్రీ రామలింగేశ్వరస్వామి త్రికుటాలయం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రుపొందిస్తున్నట్లు రాష్ట్ర పురవాస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు అన్నారు. ఆయన ఆలయంతో పాటు, గోదావరి నదిని గురువారం పరిశీలించి ఆలయ చరిత్ర, కట్టాడాలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంకు ఎంతో చారిత్రాత్మక ఉందని, పలు సాహితి పుస్తకాలు, గ్రంథాల్లో సైతం ఆలయ విశిష్టత ఎంతో ప్రాముఖ్యంగా ఉందని స్పష్టం చేశారు. రాబోయే గోదావరి పుష్కరాల లోపు ఆలయంను అభివృద్ధి చేసేలా ప్రత్యేక కార్యచరణ తీసుకుంటామాని తెలిపారు. అనంతరం అధికారులను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఇక్కడ డిప్యూటీ డైరెక్టర్ నర్సింగ్, సర్పంచులు తోపారపు వసంత, దరంసోత్ సురేందర్ నాయక్, ఉపసర్పంచులు వెంకటస్వామి, శ్రీనివాస్, ఆలయకమిటీ చైర్మన్ సాంబారి శంకర్, నాయకులు ఎండీ జమాల్, క్యాతం నరేష్ రెడ్డి, పందిరి నాగరాజ్, లక్ష్మీనర్సయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చేతకాని వాళ్లు సవాల్ ఎందుకు చేయాలి మంత్రి జూపల్లికి దమ్ముంటే గన్‌పార్క్ వద్దే ఉండాలి కేటీఆర్

**.హైదరాబాద్:** మంత్రి జూపల్లి కృష్ణారావుకు దమ్ముంటే గన్‌పార్క్ వద్దే ఉండాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాలవిసిరారు. రాష్ట్రంలోని అప్పులపై చర్చిద్దామని సవాల్ స్వీకరించిన మంత్రి జూపల్లి తెలంగాణ భవన్‌కు 11 గంటలకు వస్తానని ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బహిరంగ వేదికల్లో ప్రశ్నించే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ చేయడమెందుకు తెలంగాణ భవన్‌కు వస్తామని ఫోజు కొట్టి పారిపోవడ మెందుకన్నారు. చేతగాని వాళ్లకు మాటలెక్కువ చెల్లని, నాణేనికి గీత లెక్కువ అని ఎద్దేవా చేశారు. నేను గన్‌పార్క్ వస్తే చార్మినార్ రమ్మంటారేమోనని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఏం జరిగిందే ఇప్పుడు ఏం జరుగుతుందో చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. దమ్ముంటే అసెంబ్లీ పెట్టి మాకు మాట్లాడే టైం ఇవ్వండి. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని నిరూపిస్తామన్నారు. ఆదానిని మించిపోయేలా



అనుముల బ్రదర్స్ సంపాదిస్తున్నారు. 56 వేలు పోలీసులు ఉద్యోగాలు వస్తాయని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పుడు 5 వేల ఉద్యోగాలే వస్తాయని అంటున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 95 శాతం స్థానిక యువతకే ఉద్యోగాలు వచ్చేలా చేశామన్నారు. చేతగాని అసమర్ధ సర్కార్‌పై పోరాడుతమని స్పష్టం చేశారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ

**జగిత్యాల :** మొక్కలు నాటి సంరక్షించాలని జగిత్యాల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా భావి తరాలకు కాలుష్యరహితమైన, ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించవచ్చని తెలిపారుప్రతీ ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ




బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సంగీతా రాణి, శ్రీలత, సుజాత, ప్రొఫెసర్ వరప్రసాద్‌తో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక

# ఏపీలో పోలీసు వ్యవస్థ

## దిగజారి పోయింది వైఎస్ జగన్



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. విజయవాడలోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో సీఐ నాగరాజు వేధింపులతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న క్రాంతి కుమార్ కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి ఓదార్చారు. క్రాంతి కుమార్ కుటుం సభ్యులకు వైసీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ ట్యాక్సీ నడుపుకునే సాధారణ వ్యక్తిని సీఐ నాగరాజు వేధింపులకు గురి చేయడంతో వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అతని కుటుంబాన్ని పోలీసులే చిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. ఈ ఘటనపై పోలీసులు ఇంత వరకు ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు.ఏపీలో అరాచక పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. క్రాంతి కుటుంబానికి న్యాయపరంగా సహాయం చేస్తామని వెల్లడించారు. నెల రోజుల వ్యవధిలోనే రెండు దారుణ ఘటనలు సాయికృష్ణ లాకప్‌డెత్, క్రాంతి కుమార్ ఆత్మహత్య చోటు చేసుకున్నాయని ఆరోపించారు. పోలీసు స్టేషన్‌లో సీసీ టీవీ ఫుటేజీ మాయమైపోతే బ్యాకప్ ఉండదా అంటూ ప్రశ్నించారు.

## కోళ్లు అరుస్తున్నాయని వెళ్లి చూస్తే మృత్యువు వెంటాడింది




**నంద్యాల, జులై 2:** జిల్లాలోని కొత్తపల్లి మండలం పాత మాడుగుల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. పాముకాటుకు గురై రామ్ చరణ్ అనే తొమ్మిదో తరగతి విద్యార్థి మృతి చెందాడు. రాత్రి సమయంలో కోళ్లు గట్టిగా అరుస్తుండటంతో, ఏం జరిగిందోనని చూసేందుకు రామ్ చరణ్ కోళ్ల గూటి వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న పాము బాలుడిని కాటేసింది. తీవ్ర అస్వస్థతకు గురైన బాలుడిని కుటుంబ సభ్యులు హుటాహుటిన ఎర్రమఠం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కోళ్లు అరుస్తున్నాయని వెళ్లి చూస్తే.. మృత్యువు వెంటాడిందిఆస్పత్రిలో బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాలుడి మృతిపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము వెళ్లిన సమయంలో ఆసుపత్రిలో కనీసం ఒక్క వైద్యుడు కూడా అందుబాటులో లేదని, దీంతో బాలుడికి సకాలంలో వైద్యం అందలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడంటూ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు పాత మాడుగుల గ్రామానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఈనెల 14 వరకు తెలంగాణ

## జర్నలిస్టు కేవీఆర్‌కు రిమాండ్

**అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో తెలంగాణ జర్నలిస్టు కేవీఆర్ కు బొబ్బిలి కోర్టు ఈనెల 14వ తేదీ వరకు రిమాండ్ విధించింది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో బాడంగి పోలీసులు కేవీఆర్( కె వెంకటరామిరెడ్డి) ని అరెస్టు చేసి ఏపీలోని విజయనగరం జిల్లా బొబ్బిలి పోలీసస్టేషన్‌కు తరలించారు.గురువారం బొబ్బిలి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో బొబ్బిలి జైలుకు తరలించారు. భారత రాజ్యాంగం, ఏపీ నాయకులపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారని కేవీఆర్‌పై విజయనగరం జిల్లా బాడంగి మాజీ సర్పంచ్ కండి రమేష్ ఏప్రిల్ 10న బాడంగి





పోలీసులకు ఫిర్యాదు చేశారు.విచారణకు హాజరు కావాలని పలుమార్లు నోటీసులు జారీ చేసినా పట్టించుకోకపోవడంతో గత మంగళవారం బొబ్బిలి గ్రామీణ సీఐ శ్రీనివాస్‌తో కూడిన పోలీసులు కేవీఆర్‌ను ఇంటి వద్ద అరెస్టు చేసి తీసుకెళ్లారు.

# తిరుమలను దర్శించుకున్న ప్రముఖ

## సినీ నటులు రాజేంద్రప్రసాద్, సాయికుమార్

**తిరుమల :** ప్రముఖ సినీ నటులు రాజేంద్రప్రసాద సాయికుమాంగురువారం వీఐపీ ప్రారంభ విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం మొక్కులు చెల్లించు కున్నారు. ఇద్దరికి రంగనాయకుల మండపంలో అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశ్వీరచనం అందజేశారు. వారు ఆలయం బయట అభిమానులతో ఫొటోలు దిగారు.

శ్రీవారి హుండీకి రూ. 4.39 కోట్లు ఆదాయంతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. బుధవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 27 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.స్వామివారిని 78,067 మంది దర్శించుకోగా 31,158 మంది



తలనీలాలు సమర్పించు కున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.39 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు . 4.16 లక్షల లడ్డూలను విక్రయించామని, 1.93 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం అందించామని వెల్లడించారు.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

## సర్వ దర్శనానికి 15 గంటల సమయం

**అమరావతి :** తిరుమలలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. విధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండి పోయాయి. శ్రీవారి దర్శనానికి భక్తులు 27 కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. బుధవారం 78,067 మంది భక్తులు దర్శించుకోగా 31,158 మంది తలనీలాలు సమర్పించారు.స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.39 కోట్లు సమర్పించారు. 4.16 లక్షల లడ్డూను విక్రయించామని సర్వ దర్శనానికి 15 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు తెలిపారు. ప్రత్యేక దర్శనం టికెట్లు కలిగిన వారికి 5 గంటల్లో దర్శనం లభిస్తుంది. దర్శనం టికెట్లు లేని భక్తులు నిరేశిత సమయానికి క్యూలైన్లలో నిలబడాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



# సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసు

## సీఐ నాగరాజుకు 8 రోజుల పోలీస్ కస్టడీ

**విజయవాడ:** ఏపీలో సంచలనం సృష్టించిన విజయవాడ యువకుడు గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ (లాకప్ డెత్) కేసులో ప్రధాన నింతుడిగా ఉన్న సీఐ ఎస్.ఎస్.వి.వి. నాగరాజును తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ప్రత్యేక దర్యాప్తు బృందం పోలీసులు విజయవాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. సీఐ నాగరాజు పోలీస్ కస్టడీపై న్యాయస్థానం గురువారం తుది తీర్పును వెలువరించింది. సిట్ అధికారులు 12 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరగా.. 8 రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది.విచారణను వీడియో, ఆడియో రికార్డు చేసి సమర్పించాలని న్యాయాధికారి ఆదేశించారు. ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు మాత్రమే విచారించాలని సూచించారు. సీఐ




నాగరాజు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో రేపటి నుంచి సీఐ నాగరాజు విచారణ ప్రారంభం కానుంది.

# హనీట్రాప్ కలకలం మాజీ సర్పంచ్‌ను

## నిలువునా ముంచేసిన కిలాడి లేడి

**తిరుపతి, జులై 2:** జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న 'కిలాడి లేడి' ఉషారాణి హనీట్రాప్ ముఠా భాగోతం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తోంది. పెళ్లి పేరుతో అమాయకులను, ప్రముఖులను ట్రాప్ చేసి, ఆపై బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతూ కోట్ల రూపాయల ఆస్తులను కొల్లగొడుతున్నారు. ఈ ముఠా వలలో చిక్కి తాను సర్వస్వం కోల్పోయానని వడమాలపేట మండలం పాదిరేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చుక్క చంద్రశేఖర్ మీడియాకు తెలిపారు. ఉషారాణి తనను టార్గెట్ చేసి, నిలువునా ముంచేసిందని కన్నీటిపర్యంతం అయ్యారు.బాధితుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 'ఉషారాణి మొదట పెళ్లి చేసుకుంటానని నమ్మించి పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత పథకం ప్రకారం హనీట్రాప్ ముఠా రంగంలోకి దిగారు. నన్ను బెదిరిస్తూ అకౌంట్ల ద్వారా ఏకంగా రూ. 90 లక్షల




నగదును బదిలీ చేయించుకున్నారు. అంతటితో ఆగకుండా నాకు సంబంధించిన 3 ఎకరాల విలువైన భూమిని బలవంతంగా తన పేరిట రాయించుకుంది. భవిష్యత్తులో ఇంకా వేధించడానికి వీలుగా ఖాళీ బాండ్లు, ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులపై బలవంత ంగా సంతకాలు చేయించుకుంది. దీని వెనుక కేవలం ఉషారాణి మాత్రమే కాకుండా, పొరుగు రాష్ట్రమైన తమిళనాడుకు చెందిన ఒక ఉన్నతాధికారి హస్తం కూడా ఉంది. ఆ అధికారి అండదండలతోనే ఈ ముఠా ఇంతలా రెచ్చిపోతూ బ్లాక్‌మెయిలింగ్ దందాను నడిపిస్తోంది. నాకు న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి' అని అన్నారు.

# ఎవరైనా పచ్చగా ఉంటే చూడలేని మనస్తత్వం జగన్‌ది మంత్రి కొల్లు

**కృష్ణా జిల్లా:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలా ముందుకు తీసుకెళ్లాలా అని చూస్తుంటే, జగన్ మాత్రం అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహించారు. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు ముందుకెళ్తుంటే, జగన్ కుట్రపూరితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సైకో ఆలోచనలు కలిగిన వ్యక్తి ఏ విధంగా ఉంటాడనే దానికి నిన్న (బుధవారం) జగన్ మాట్లాడిన మాటలే నిదర్శనమన్నారు. జగన్ కాసేపు అమరావతే రాజధాని అని అంటారని.. మరికాసేపు 'లేదు, మా స్టాండ్ మావిగన్' అని మాట్లాడతారని ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా ఫ్యాన్ పార్టీ అధినేత ఆలోచనా విధానాలు ఏ విధంగా ఉన్నాయో



అందరూ గమనించాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ముందేమో వారిది అమరావతి స్టాండ్ అని చెప్పారన్నారు. ఎన్నికల ముందు, గెలిచిన తర్వాత మూడు రాజధానుల పేరిట ఆటలాడారని మండిపడ్డారు. మూడు రాజధానులని చెప్పి ఎన్నికల్లోకి వెళ్లగా, ప్రజలు 11 సీట్లకే ఆయనను పరిమితం చేశారని అన్నారు. ఈ రోజు మళ్లీ వచ్చి 'మావిగన్' అని మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎవరైనా పచ్చగా ఉంటే చూడలేని మనస్తత్వం ఉన్నవాడినే సైకో అంటారని పేర్కొన్నారు. ఏం మాట్లాడుతారో, ఏం చేస్తారో తెలియని పరిస్థితి జగన్‌దని ఎద్దేవా చేశారు. దీంతో అక్కడి రైతులు, ప్రజలు వారిని తరిమి తరిమి కొట్టారని ఎద్దేవా చేశారు.

# ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

## ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంపు

**అమరావతి,జులై2:** పీఎస్‌యూలు, కార్పొరేషన్లు, సొసైటీల ఉద్యోగులకు సంబంధించిన పదవీ విరమణ వయసుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న 60 ఏళ్ల పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. గతంలో రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా సర్కార్ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకా రం ఈ నిర్ణయం 2022 జనవరి 1 నుంచి రిట్రోస్పెక్టివ్‌గా అమలు కానుంది. అలాగే, 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందిన అర్హులైన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసు కునే అవకాశం ఉంది. మళ్లీ జాబ్‌లో చేరే వర కు ఉన్న గ్యాప్ పీరియడ్‌కు జీతం ఉండదని




ప్రభుత్వం స్పష్టం చేసింది. గ్యాప్ పీరియడ్‌ను సీనియారిటీ, ప్రమోషన్ల కోసం పరిగణనలోకి తీసుకోరని పేర్కొంది.కోర్టు ఆదేశాల మేరకు 62 ఏళ్ల వరకు పనిచేసిన ఉద్యోగులకు పూర్తిస్థాయి సర్వీస్ బెనిఫిట్స్ అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 60 ఏళ్లకు పదవీ విరమణ పొంది తిరిగి విధుల్లో చేరేందుకు ఆసక్తి లేని ఉద్యోగులకు పాత నిబంధనల ప్రకారమే రిటైర్మెంట్ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయాన్ని అమలు చేసేందుకు సర్వీస్ రూల్స్‌లో అవసరమైన సవరణలు చేయాలని సంస్థలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ప్రతి సంస్థ తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించింది. అన్ని శాఖలు తమ పరిధిలోని పీఎస్‌యూలు, కార్పొరేషన్లు, సొసైటీలకు వెంటనే ఉత్తర్వులను పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం, జూలై 03 2026



# ఇస్రోకు బాంబు బెదిరింపు మెయిల్

## బాంబ్ స్క్వాడ్ తనిఖీలు



**ఇస్రో:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. బెంగళూరు లోని ఇస్రో ప్రధాన కార్యాలయానికి గురువారం ఈ బెదిరింపు ఈ-మెయిల్ వచ్చినట్లు ఇస్రో సిబ్బంది తెలిపారు. దాంతో అప్రమత్తమైన ఇస్రో సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. బాంబు స్క్వాడ్‌తో హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకున్న పోలీసులు ఇస్రో ప్రాంగణంలో సిబ్బందిని ఖాళీ చేయించి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇది నకిలీ బాంబు బెదిరింపు అయి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ-మెయిల్ ఎవరు పంపారు. ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇదిలావుండగా ఢిల్లీ పోలీసులు నకిలీ బాంబు బెదిరింపులకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. యూపీలోని ఘజియాబాద్‌కు చెందిన అతడు.. ఎన్‌ఐఏ, డీఆర్‌డీఓ, కేంద్ర పౌర విమానయాన శాఖ సహా పలు ప్రభుత్వ కార్యాలయాలకు బెదిరింపు మెయిల్స్ పంపించినట్లు పోలీసులు వెల్లడించారు. సాంకేతికత సాయంతో నిందితుడిని గుర్తించి కస్టడీలోకి తీసుకున్నారు. అతడు కొన్నేళ్లుగా మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నివాసంలో ఎలాంటి పేలుడు పదార్థాలుగానీ, అనుమానాస్పద వస్తువులుగానీ లభించలేదని పేర్కొన్నారు.

# ప్రముఖుల యూజర్‌నేమ్స్ రిజర్వేషన్‌పై


## క్లారిటీ ఇచ్చిన వాట్సాప్




**ఢిల్లీ:** అకౌంట్ నెంబర్‌తో కాకుండా.. యూజర్ నేమ్‌తో చాటింగ్ చేసుకునే రీతిలో వాట్సాప్ ఓ కొత్త ఫీచర్‌ను డెవలప్ చేసిన విషయం తెలిసిందే. అయితే యూజర్ నేమ్‌లను రిజర్వ్ చేసుకోవాలని ఇటీవల సోషల్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ తన కస్టమర్లను కోరింది. ఆ ప్రక్రియపై కొంత ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ ఫీచర్‌ను నిలిపివేయాలని కోరుతూ బుధవారం కేంద్ర ప్రభుత్వం వాట్సాప్‌కు చెందిన మెటా సంస్థను ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే యూజర్ నేమ్ అంశంలో ఇవాళ వాట్సాప్ క్లారిటీ ఇచ్చింది. పబ్లిక్ ఫిగర్‌లకు చెందిన యూజర్‌నేమ్‌లను రిజర్వ్ చేయడం లేదని, పాపులర్ లేదా ప్రముఖ వ్యక్తుల పేర్లతో యూజర్‌నేమ్‌లను రిజర్వ్ చేసుకుంటున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని వాట్సాప్ పేర్కొన్నది. వాట్సాప్‌కు చెందిన మెటా సంస్థ ఎఫ్ఏక్యూలను ఇవాళ రిలీజ్ చేసింది. వివాదాస్పద యూజర్‌నేమ్ ఫీచర్ గురించి సందేహాలను నివృత్తి చేసింది. పబ్లిక్ ఫిగర్‌లకు చెందిన యూజర్‌నేమ్‌ల అంశంలో కేవలం ఆ అకౌంట్ ఓనర్ మాత్రమే రిజర్వ్ చేసుకునే అవకాశం ఉందని వాట్సాప్ చెప్పింది. ఈ కొత్త రకం ఫీచర్ అంశంపై సంప్రదింపులు జరిపిన తర్వాత మాత్రమే అమలు చేయాలని వాట్సాప్‌ను కేంద్రం కోరిన విషయం తెలిసిందే. భారత మార్కెట్‌లో వాట్సాప్‌కు ఆదరణ ఎక్కువగా ఉన్నది. ఆ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌ను సుమారు 50 కోట్ల మంది భారతీయులు వాడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కొత్త ఫీచర్‌కు వ్యతిరేకంగా కొందరు ప్రముఖ వ్యక్తులు తమ ఎక్స్ అకౌంట్లలో ఆందోళన వ్యక్తం చేశారు. తమ పేర్లకు చెందిన వివిధ వేరియేషన్లతో యూజర్‌నేమ్‌లు ఇప్పటికే రిజర్వ్ అయినట్లు వెల్లడించారు. యూజర్‌నేమ్ ఫీచర్ వల్ల మోసాలు పెరిగే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ఫ్రాడ్, ఫిషింగ్, డిజిటల్ అరెస్టు స్కామ్‌లు జరిగే ఛాన్సు ఉన్నట్లు కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుత ఐటీ చట్టాల ప్రకారం నడుచుకోవాలని కోరుతూ వాట్సాప్ మెటా సంస్థను కేంద్రం కోరింది. స్కామ్‌లు, మోసాల నుంచి యూజర్లను రక్షించే రీతిలో ఫీచర్‌ను డెవలప్ చేసినట్లు వాట్సాప్ తన ప్రకటనలో చెప్పింది. ప్రస్తుతం ఆ ఫీచర్‌ను ఇప్పుడే లైవ్ చేయడంలేదని, ఈ ఏడాది చివర వరకు యూజర్ నేమ్ ఫీచర్ అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు వాట్సాప్ ప్రతినిధి ఒకరు తెలిపారు. యూజర్‌నేమ్‌తో చాటింగ్ చేసినా.. వాట్సాప్ వాడే ప్రతి ఒక్కరికీ ఫోన్ నెంబర్ కూడా తప్పనిసరి అవుతుందని మెటా సంస్థ పేర్కొన్నది. యూజర్‌నేమ్‌లతో జరిగే స్కామ్‌లను అడ్డుకునేందుకు మల్టీలేయర్ రక్షణ వ్యవస్థను రూపొందించినట్లు మెటా తెలిపింది.

# ముంబైలో భారీ వర్షాలు మ్యాన్‌హోల్‌లో పడి

## ఒకరి మృతి వర్షాలతో మూడో మరణం



**ముంబై** మహారాష్ట్ర రాజధాని ముంబైని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. తాజాగా ముంబైలో భారీ వర్షం కారణంగా ఒక వ్యక్తి మ్యాన్‌హోల్‌లో పడి కొట్టుకుపోయాడు. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ముంబైలోని చండివలి ఏరియాలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చండివలి, సన్మాన్ హోటల్ సమీపంలోని ఖైరాని రోడ్డులో మెయింటెనెన్స్ వర్క్ జరుగుతోంది. ఈ క్రమంలో అక్కడ అస్లాం ఇసాక్ షేక్ (60) అనే వృద్ధుడు ఫోన్‌లో నడుచుకుంటూ వెళ్తుండగా, ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడిపోయాడు. దీంతో అతడు ఆ మ్యాన్‌హోల్‌లో పడి కొట్టుకుపోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న సహాయక బృందాలు, అధికారులు అక్కడికి చేరుకున్నారు. దర్యాప్తు జరుపుతున్నారు. అతడి మృతదేహాన్ని వెలికితీసేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. మ్యాన్‌హోల్‌లోకి నిచ్చెన వేసి అతడి కోసం గాలించారు. కానీ, అతడి గొడుగు, చెప్పులు మాత్రమే కనిపించాయి. మ్యాన్‌హోల్‌లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల అతడు ఎటువైపు కొట్టుకుపోయాడో కచ్చితంగా చెప్పడం కష్టమని బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) అధికారులు అన్నారు. అతడిని గుర్తించడం కోసం ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ అంశంలో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇటీవల వర్షాల కారణంగా ముంబైలో సంభవించిన మూడో మరణం ఇది. మంగళవారం ముంబై, చెంబూర్‌లోని ఒక స్కూల్ బస్సుపై చెట్టు పడటంతో 11 ఏళ్ల బాలుడు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మరికొందరు విద్యార్థులు గాయపడ్డారు. ఒక బిల్డింగ్ మూడో ఫ్లోర్ బాల్కనీ కూలిన ఘటనలో 51 ఏళ్ల మరో వ్యక్తి మరణించాడు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కొద్ది రోజులుగా ముంబైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గడిచిన 24 గంటల్లో కొన్ని చోట్ల 200 మి.మీ. వర్షపాతం నమోదైంది. అనేక చోట్ల నీళ్లు నిలిచి పోయాయి. ట్రాఫిక్ స్తంభించిపోయింది. ముంబైలో శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు ఉంటాయనివాతావరణ శాఖ హెచ్చరించింది.

## సిక్కు మైనార్టీలను పాక్

### రక్షించడం లేదు బీజేపీ మాల్వీయా



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌లోని ఫరూకాబాద్‌లో ఉన్న 125 ఏళ్ల క్రితం నాటి చరిత్రాత్మక శ్రీ గురు సింగ్ సాహెబ్ సాహిబ్ గురుద్వారాను కూల్చిన విషయం తెలిసిందే. ఆ ఘటన పట్ల బీజేపీ స్పందించింది. సిక్కు మైనార్టీలకు పాకిస్థాన్ రక్షణ కల్పించడంలో విఫలమైనట్లు పేర్కొన్నది. బీజేపీ నేత అమిత్ మాల్వీయా తన ఎక్స్ అకౌంట్‌లో రియాక్ట్ అయ్యారు. ఇది కేవలం విధ్వంసం మాత్రమే కాదు అని, వ్యవస్థీకృత నిర్లక్ష్యమని.. పాకిస్థాన్‌లో ఉన్న సిక్కు వారసత్వ గుర్తులను కావాలనే ధ్వంసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పాకిస్థాన్ కపట వైఖరిని విస్మరించలేమన్నారు. పాకిస్థానీ ఏజెన్సీలు స్థానిక సిక్కులను భారత్‌పైకి రెచ్చగొడుతున్నాయని, మరో వైపు సిక్కు చరిత్ర, విశ్వాసం, గుర్తింపు ఆనవాళ్లను తుడిచి వేసే ప్రక్రియలో పాకిస్థాన్ ఉన్నట్లు ఆరోపించారు. పాకిస్థాన్ అనుసరిస్తున్న కుటిల్ ఎజెండా అందరికీ తెలుసు అని, సిక్కు మతస్తుల విశ్వాసాలు, వారసత్వాన్ని, హక్కులను కాపాడేది ఎవరో వారికి తెలుసు అన్నారు. పాకిస్థాన్‌తో పాటు ఆ ఆదేశానికి మద్దతు ఇస్తున్న భారత వ్యవస్థలు రాజకీయం నిర్వీర్యం అవుతాయని, పాక్ చేపట్టిన చర్య ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీ సందేశం వెళ్తుందని భావిస్తున్నట్లు మాల్వీయా వెల్లడించారు. పంజాబ్ ప్రావిన్సులోని ఫరూకాబాద్‌లో ఉన్న చరిత్రాత్మక గురుద్వారాను స్థానిక వ్యాపారి కూల్చివేశాడు. దీంతో సిక్కు వర్గ ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ నుంచి ఎన్వోసీ లేకుండానే ఆ వ్యాపారి గురుద్వారాను కూల్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. పంజాబ్ సీఎం మరియం నవాజ్ దీనిపై ఆరా తీస్తున్నట్లు తెలిసింది. సింగ్ సాహెబ్ గురుద్వారాను తక్షణమే మరమ్మత్తు చేయాలని పంజాబ్ మైనార్టీల శాఖ మంత్రి రమేశ్ సింగ్ అరోరా తెలిపారు.

## కుమార్తెపై తండ్రి అత్యాచారం ఇంటికి వచ్చిన భార్య ఇది చూసి షాక్

**అహ్మదాబాద్:** దంపతుల మధ్య గొడవ జరుగడంతో భార్య బంధువుల ఇంటికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఇంట్లో ఉన్న 13 ఏళ్ల కుమార్తె నోట్లో గుడ్డలు కుక్కి తండ్రి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇంటికి తిరిగి వచ్చిన భార్య ఇది చూసి షాక్ అయ్యింది. భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. (మీఖఅ ఝుజూవం గుజరాత్‌లోని వడోదర జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 28 సాయంత్రం వేళ దేసర్ తాలూకా పరిధిలోని గ్రామంలో నివసిస్తున్న భార్యాభర్తల మధ్య ఇంట్లో గొడవ జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా ఉండేందుకు అతడి భార్య సమీపంలోని తన బంధువుల ఇంటికి వెళ్లింది. దంపతుల 13 ఏళ్ల కుమార్తె, 10 ఏళ్ల కుమారుడు ఇంట్లో ఉన్నారు. కాగా, అర్ధరాత్రి సమయంలో ఆ మహిళ తన సోదరితో కలిసి ఇంటికి తిరిగి వచ్చింది. కుమారుడు ఇంట్లో నిద్రిస్తుండగా కుమార్తె నోట్లో గుడ్డలు కుక్కి భర్త లైంగిక దాడికి పాల్పడటాన్ని ఆమె చూసి షాకైంది. భార్య, ఆమె సోదరిని చూసిన భర్త అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం ఆ మహిళ తన కుమార్తె నోట్లో ఉన్న గుడ్డలను బయటకు తీసి జరిగిన విషయం తెలుసుకున్నది. కూతుర్ని ఆమె ఓదార్చింది. ఆ తర్వాత తన బంధువులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి భర్తపై ఫిర్యాదు చేసింది. దీంతో పోస్కో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఎట్టకేలకు ప్రభుత్వ బంగ్లాను

## ఖాళీ చేసిన రబ్రీదేవి



**పాట్నా:** బీహార్ మాజీ సీఎం రబ్రీ దేవి ఎట్టకేలకు ప్రభుత్వ అధికార బంగ్లాను ఖాళీ చేశారు. బీజేపీ ప్రభుత్వం పలు నోటీసులు జారీ చేయడంతో 20 ఏళ్లుగా నివసిస్తున్న పాట్నాలోని 10 సర్క్యులర్ రోడ్ బంగ్లాను గురువారం ఆమె కుటుంబం వీడింది. రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) అధ్యక్షుడు, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య రబ్రీ దేవి కుటుంబం సుమారు 20 సంవత్సరాలుగా ఆ ప్రభుత్వ బంగ్లాలో నివసించారు. ఆర్జేడీ ప్రభుత్వ హయాంలో, ఆ తర్వాత కూడా ఆ రాష్ట్రంలో అత్యంత ప్రముఖ రాజకీయ చిరునామాలలో ఒకటిగా ఈ బంగ్లా నిలిచింది. కాగా, బీహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడటంతో ఆ రాష్ట్ర రాజకీయాలు మారాయి. పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి నంద్ కిషోర్ రామ్‌కు '10 సర్క్యులర్ రోడ్' నివాసాన్ని కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో మే 27న భవన నిర్మాణ శాఖ ఆ బంగ్లాను మంత్రికి కేటాయించింది. మరోవైపు హార్డింగ్ రోడ్‌లోని హౌస్ నెం. 39ను రబ్రీ దేవికి అధికారిక నివాసంగా ప్రభుత్వం కేటాయించింది. ఈ నేపథ్యంలో '10 సర్క్యులర్ రోడ్' నివాసాన్ని ఖాళీ చేయాలని కోరుతూ రబ్రీ దేవి, ఆమె కుటుంబానికి నాలుగు నోటీసులు జారీ చేసింది. అయితే ఆ బంగ్లాను ఖాళీ చేయబోనని రబ్రీ దేవి భీష్మించారు. కాగా, బీహార్ ప్రభుత్వం విధించిన గడువు జూన్ 29తో ముగిసింది. గడువును జూలై 5 వరకు పొడిగించాలని రబ్రీ దేవి కోరారు. అయినప్పటికీ గురువారం ఆ నివాసాన్ని ఖాళీ చేశారు. కౌటిల్య నగర్‌లోని తమ కొత్త నివాసానికి మారారు. దీంతో లాలూ కుటుంబం దాదాపు రెండు దశాబ్దాలుగా కొనసాగిన ఆ ప్రముఖ నివాసంతో వారి అనుబంధానికి తెరపడింది.

## కొత్త ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ట్రంప్ ప్రయాణం

### 37 ఏళ్లలో తొలిసారి అని చెప్పిన అమెరికా ప్రెసిడెంట్



**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుమారు 37 ఏళ్ల తర్వాత తొలిసారి ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణించారు. ఇటీవల ఆధునికీకరించిన కొత్త 'ఎయిర్ ఫోర్స్ వన్' విమానంలో ఆయన తొలి ప్రయాణం చేశారు. నార్త్ డకోటా లో ఏర్పాటు చేసిన థియోడర్ రూజ్‌వెల్ట్ ప్రెసిడెన్షియల్ లైబ్రరీ ప్రారంభోత్సవానికి ఆయన ఈ కొత్త విమానంలో వెళ్లారు. దాదాపు నాలుగు దశాబ్దాల విరామం అనంతరం అందుబాటులోకి వచ్చిన కొత్త అధ్యక్ష విమానంలో ఇదే తన తొలి ప్రయాణమని ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. మెడోరాలో నిర్వహించిన కార్యక్రమంలో మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ ప్రసంగించారు. 37 ఏళ్ల తర్వాత ఎయిర్ ఫోర్స్ వన్ అనే ఒక ప్రత్యేక విమానంలో ఇది తొలి ప్రయాణమని అన్నారు. ఇదొక అద్భుతమైన విమానమని ఆయన ప్రశంసించారు. తాను ఎంతగానో ఆరాధించే మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ పట్ల గౌరవ సూచకంగా ఈ పర్యటన సాగిందని చెప్పారు. వైట్‌హౌస్‌లోని రూజ్‌వెల్ట్ రూమ్‌లో భద్రపరిచిన ఆయన 'కాంగ్రెషనల్ మెడల్ ఆఫ్ హానర్'ను ట్రంప్ స్వయంగా ఈ లైబ్రరీకి అందజేశారు. ఈ సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తొలి సిట్టింగ్ ప్రెసిడెంట్‌గా ట్రంప్ రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చిన ఇంటీరియర్ సెక్రటరీ డగ్ బర్గమ్ దీనిని ఒక చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు. లైబ్రరీ ప్రారంభమైన తర్వాత రూజ్‌వెల్ట్ రాసిన ప్రఖ్యాత 'మ్యాన్ ఇన్ ది అరీనా' వ్యాసాన్ని ట్రంప్ చదువుతుండగా రూపొందించిన రికార్డింగ్‌ను సందర్శకులు వినవచ్చు. లైబ్రరీ తొలి ఏడాది ప్రదర్శనల కోసం నేషనల్ ఎండోమెంట్ ఫర్ హ్యుమానిటీస్ ద్వారా 7,50,000 డాలర్ల ఫెడరల్ గ్రాంటును కూడా ట్రంప్ ప్రకటించారు. ప్రస్తుత అధ్యక్ష విమానాలు గత మూడు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయి.

ఏళ్లుగా కొనసాగుతున్నాయి.

# పికప్ ట్రక్కు ఢీకొని ఎనిమిది మంది బౌద్ధ

## సన్యాసులు మృతి ట్రక్కు నడిపింది 11 ఏళ్ల బాలుడు



**థాయ్‌లాండ్** థాయ్‌లాండ్‌లో దారుణం జరిగింది. ఒక పికప్ ట్రక్కు ఢీకొని ఎనిమిది మంది బౌద్ధ సన్యాసులు మరణించారు. ట్రక్కు నడిపింది 11 ఏళ్ల బాలుడని తేలింది. ఈ ఘటన ఈశాన్య థాయ్‌లాండ్‌లోని ముక్దాహన్ ప్రావిన్స్‌లో జరిగింది. ఇది థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌కు దాదాపు 600 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. 35 మంది బౌద్ధ సన్యాసుల బృందం ఒక క్షేత్రానికి కాలి నడకన ఉబాన్ రత్చతాని ప్రావిన్స్‌కు యాత్ర చేపట్టింది. ఇది 260 కిలోమీటర్ల పాదయాత్ర. ఈ యాత్రలో భాగంగా సన్యాసులంతా కలిసి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, అతి వేగంగా, ఎదురుగా వచ్చిన ఒక పికప్ ట్రక్కు వీరిని ఢీకొంది. ఈ ఘటనలో ఐదుగురు బౌద్ధులు ఘటనా స్థలంలోనే మరణించారు. మిగతావారిలో ముగ్గురు ఆస్పత్రిలో మరణించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ఘటనలో మరో 14 మంది గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన పికప్ ట్రక్కును నడిపింది ఒక 11 ఏళ్ల బాలుడు అని తేలింది. బాలుడు అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బౌద్ధులు అంటున్నారు. తాము ఒకే వరుసలో, ఒకరివెనుక ఒకరుగా నడుచుకుంటూ వెళుతుండగా.. ట్రక్కు అతివేగంతో వచ్చి ఢీకొందని అక్కడే ఉన్న మిగతా బౌద్ధులు తెలిపారు. ఈ ఘటనలో ట్రక్కు నడిపిన బాలుడిని ప్రస్తుతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ వచ్చిన తర్వాత బాలుడిని వారికి అప్పగిస్తామని, వారే అతడిని విచారిస్తారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.